మంగళవారం 4 ఏప్రిల్ 2017

# రేకుల షెడ్‌లో అల్లాడుతున్న చిన్నారులు

## నిలిచిన అంగన్‌వాడీ భవన నిర్మాణం

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** మండలంలోని కౌతవరం కాశీగూడెంలోని అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులు ఏడాదిగా నిలిచిపోవడంతో చిన్నారులు అవస్థలు పడుతున్నారు. దాదాపు 13 ఏళ్ల కిందట ఇక్కడ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆది నుంచి అద్దె భాగంలోనే నిర్వహిస్తున్నారు. మూడేళ్ల కిందట ₹ 6.50 లక్షల నిధులు రాగా భవన నిర్మాణం చేపట్టారు. విశాలమైన గది, వరండా, లోపల రెండు గదులు, మరుగుదొడ్లతో నిర్మాణం చేపట్టారు. ప్లాస్టింగ్, గదుల నిర్మాణం, విద్యుత్తు సౌకర్యాల కల్పన పనులు మిగిలి ఉండగానే నిధులు అయిపోయాయి. దీంతో ఏడాదిగా భవనం అలాగే ఉండిపోయింది. ప్రస్తుతం చిన్న రేకుల షెడ్‌లో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రంలో ఎండ వేడిమికి చిన్నారులు, కార్యకర్తలు అల్లాడిపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి భవనాన్ని పూర్తి చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.



రేకులషెడ్‌లో అంగన్‌వాడీ, అందులో చిన్నారులు



ఏడాదిగా నిలిచిపోయిన నిర్మాణం

శనివారం 8 ఏప్రిల్ 2017

# పాడిపశువుల్లో పాదుగువ్యాధి రైతుకు ఆర్థిక నష్టం



రైతులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా పాలసమితి జీఎం జగన్మోహన్‌రావు, పక్కన వైద్యులు ప్రసాద్, బాబూరావు

**కౌతవరం(గుడ్లవల్లేరు):** పాడిపశువుల్లో పొదుగువాపు వ్యాధితో రైతులు ఆర్థికంగా నష్టపోతారని, జిల్లా పాలసమితి ఈ వ్యాధి నివారణకు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టిందని దీన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పాలసమితి జీఎం నాగళ్ల జగన్మోహన్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కౌతవరం పాల కేంద్రం వద్ద పొదుగు వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదుగు వ్యాధి కారణంగా పాడిపశువులు పాలు ఇవ్వలేవని, దీంతో రైతులకు మేత ఖర్చు పెరగడం, పాల దిగుబడులు లేక ఆదాయం తగ్గుతాయన్నారు. ఈ సందర్భంగా కౌతవరంలోని 133 పశువుల నుంచి శాంపిల్స్‌నే సేకరించారు. కార్యక్రమంలో జిల్లా పాలసమితి వైద్యాధికారి డాక్టర్ దొడ్డపనేని ప్రసాద్, జిల్లా డైరెక్టర్ వల్లభనేని బాబూరావు, గుడ్లవల్లేరు మేనేజర్ వీవీ నాగేంద్రకుమార్, సూపర్‌వైజర్లు టి.సత్యనారాయణ, సీహెచ్.శ్రీనివాసరావు, కే.రాము, కె.తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

మంగళవారం ॥ ఏప్రిల్ 2017

# పాలసమితి సభ్యుల కుటుంబాలకు ఆర్థిక భరోసా

**కొత్తవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** పాల సమితి సభ్యుల కుటుంబాలకు ఆపద సమయంలో జిల్లా పాల సమితి ఆర్థిక భరోసా కల్పిస్తాందని జిల్లా పాలసమితి డైరెక్టర్ వల్లభనేని బాబూరావు పేర్కొన్నారు. మండలంలోని కొత్తవరం పాలసమితి కార్యాలయంలో పాలసమితి సభ్యులై ప్రమాదవశాత్తూ మృతి చెందిన తూము గౌతమేశ్వరరావు, జోగి శ్రీనివాసరావు కుటుంబీకులకు సమితి బీమా పథకం కింద ₹ 4.58 లక్షల నగదును వారి భార్యలకు ఆయన అందజేశారు. జోగి నాగమణికి ₹ రెండు లక్షలు, తూము ప్రమీలరాణికి ₹ 2.58 లక్షలు అందజేశారు. కార్యక్రమంలో వైస్ఎంపీపీ మరీదు నాగలక్ష్మి, నీటి సంఘాధ్యక్షుడు కానూరి సత్యంబాబు, ఎంపీటీసీ సభ్యుడు యార్లగడ్డ వెంకన్న, పాలసమితి సభ్యులు మల్లిపెద్ది సుబ్రహ్మణ్యంచౌదరి, బొబ్బా శేషు, కళ్లేపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



నాగమణికి రూ. 2 లక్షల నగదు చెక్కు అందజేస్తున్న జిల్లా డైరెక్టర్ బాబూరావు తదితరులు

గురువారం 13 ఏప్రిల్ 2017

# కౌతవరంలో అన్నసమారాధన

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** స్థానిక పుల్లేరు కొత్త వంతెన పక్కనున్న ఇరిగేషన్ ఐలాండ్‌లోని సీతారామస్వామి మందిరం వద్ద శ్రీరామనవమి ముగింపు సందర్భంగా బుధవారం అన్నసమారాధన నిర్వహించారు. మందిర నిర్వాహకులు అప్పుమిల్లి రత్నప్రసాద్(పెయింటర్ రత్తయ్య)-స్నేహలత దంపతులు పూజల అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. గుడ్లవల్లేరు, కూరాడ, కౌతవరం గ్రామాలకు చెందిన భక్తులు పెద్దఎత్తున అన్నప్రసాదాలను స్వీకరించారు.



అన్నసమారాధనలో భక్తులు

శుక్రవారం 14 ఏప్రిల్ 2017

# పాఠశాలల నిర్వహణలో తల్లిదండ్రులు క్రియాశీలకం కావాలి



మాట్లాడుతున్న ఎంపీపీ కొసరాజు విజయభారతి, ఎంఈఓ శంకర్‌నాథ్

**కౌతవరం (గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** పాఠశాలల నిర్వహణలో తల్లిదండ్రులు క్రియాశీలకంగా ఉంటే అవి మరింత అభివృద్ధి సాధిస్తాయని ఎంపీపీ కొసరాజు విజయభారతి పేర్కొన్నారు. మండలంలోని కౌతవరం చెక్‌పోస్టు ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం చిన్నారుల నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంఈఓ భవిరి శంకర్‌నాథ్, మండల కోఆప్షన్‌సభ్యుడు అబ్దుల్ సత్తార్, సర్పంచి సుజాత, హెచ్‌ఎం ఎండీ.ఇర్ఫానుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల



## కవుతరం (స్పెషల్)



### 62వ వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక

**మా పాఠశాల వార్షికోత్సవము**

ది. 15-4-2017 అనగా శనివారం సాయంత్రం గం॥ 4-00 లకు పాఠశాల ఆవరణలో జరుగును. కావున తామెల్లరు తప్పక విచ్చేసి మా పాఠశాల బాలబాలికలకు తమ అమూల్యమైన ఆశీర్వచనములు అందచేయ ప్రార్థన.

**కార్యక్రమము**

| | |
|---|---|
| స్వాగతము | : శ్రీ బివి లక్ష్మణరావు గారు<br>విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, MPPS కవుతరం (స్పెషల్) |
| ప్రార్థన | : బాలబాలికలు<br>MPPS కవుతరం (స్పెషల్) |
| వార్షిక నివేదిక | : శ్రీ ఎమ్. మాధవరావు గారు<br>ప్రధానోపాధ్యాయులు, MPPS కవుతరం (స్పెషల్) |
| సభాధ్యక్షులు | : శ్రీ బి. శంకర్‌నాధ్ గారు<br>మండల విద్యాశాఖాధికారి, గుడ్లవల్లేరు |
| ముఖ్యఅతిథులు | : శ్రీ వల్లభనేని బాబూరావు గారు<br>కృష్ణాజిల్లా పాలసమితి సభ్యులు, కవుతరం |
| జ్యోతిప్రజ్వలన | : శ్రీమతి కొసరాజు విజయభారతి గారు<br>మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు, గుడ్లవల్లేరు |
| గౌరవ అతిథులు | : శ్రీమతి కె. స్వర్ణమేరి గారు<br>తహశీల్దారు, గుడ్లవల్లేరు |
| " | : శ్రీ ఆర్. కేశవరెడ్డి గారు<br>మండల పరిషత్ అభివృద్ధి అధికారి, గుడ్లవల్లేరు |
| " | : శ్రీమతి పి. విజయకుమారి గారు<br>ప్రధానోపాధ్యాయురాలు, జడ్.పి.హెచ్.ఎస్. కవుతరం |

ఆత్మీయ అతిథులు : శ్రీమతి పడమట సుజాత గారు
సర్పంచ్ : గ్రామ పంచాయితీ, కవుతరం

" : శ్రీమతి మరీదు నాగలక్ష్మి గారు
మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు, కవుతరం

" : శ్రీ ఎమ్.వి.వి.ఎస్. సుబ్రమణ్యేశ్వరరావుగారు
8వ వార్డు సభ్యులు, కవుతరం

" : శ్రీ చాపరాల జగన్మోహనరావు గారు
పి.హెచ్.సి. అభివృద్ధి కమిటీ ఛైర్మన్, కవుతరం

" : శ్రీ కానూరి రామ్మోహనరావు గారు
కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు, కవుతరం

" : శ్రీ తూము చలమయ్య గారు
కో-ఆపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు, కవుతరం

" : శ్రీ బొబ్బా నరసింహారావు గారు
కో-ఆపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు, కవుతరం

" : డా॥ బి. రామచంద్రరావు గారు
సీనియర్ వైద్యులు, కవుతరం

" : మాస్టర్ ప్రేమ్‌సాయి (KRP) గారు
యోగా సాధకులు, కవుతరం

" : శ్రీ బాడిగ ఫణిభూషణరావు గారు
గ్రామ ప్రముఖులు, కవుతరం

" : శ్రీమతి ఆకుల అరుణ గారు
పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్‌పర్సన్, కవుతరం

వందనసమర్పణ : శ్రీమతి పడమటి శారద
ఉపాధ్యాయురాలు, ఎమ్.పి.పి.ఎస్. కవుతరం (స్పెషల్)

---

చి॥ కొల్లి మణిశ్రీ ఆర్థిక వితరణతో...

విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవము.

బాలబాలికలచే సాంస్కృతిక కార్యక్రమములు మరియు

చి॥ పాపిశెట్టి దేవి యశశ్రీ (కవుతరం) చే

భరతనాట్య ప్రదర్శన

కొరియోగ్రఫీ & మేకప్ : బందెల నాగమణి

కాస్ట్యూమ్స్ : శ్రీమతి పడమటి శారద

మీ...

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, కవుతరం (స్పెషల్)

ఆదివారం 16 ఏప్రిల్ 2017

## మహిళలచే ఆలయ నిర్వహణ అభినందనీయం

కొత్తవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:



బాబాకు పూజ చేస్తున్న గుడివాడ సీనియర్ సివిల్ జడ్జి ప్రభాకరరావు తదితరులు

సోమవారం 17 ఏప్రిల్ 2017



## చిన్నారుల సృజనాత్మకతను వెలికితీయాలి

కొత్తవరం(గుడ్లవల్లేరు):

విద్యార్థినికి బహుమతి అందిస్తున్న జిల్లా పాలసమితి డైరెక్టర్ బాబూరావు

శనివారం 22 ఏప్రిల్ 2017

# జిల్లాలో పాడిరైతులకు రూ. 25 కోట్ల బోనస్ పంపిణీ



రైతులకు పుస్తకాలు అందజేస్తున్న బాబూరావు

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** జిల్లాలోని పాడి రైతులకు జిల్లా పాలసమితి ద్వారా ధర వ్యత్యాసంగా ₹ 25 కోట్లు ప్రోత్సాహకంగా పంపిణీ చేసినట్లు జిల్లా పాలసమితి డైరెక్టర్ వల్లభనేని బాబూరావు పేర్కొన్నారు. మండలంలోని కౌతవరం పాల సేకరణ కేంద్రం వద్ద శుక్రవారం బోనస్ పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 151 మంది రైతులకు ₹ 13.12 లక్షలను ఉత్పత్తిదారుల బ్యాంకు ఖాతాలకు మళ్లించి పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి రామకృష్ణ, మహ్మద్ సభ్యులు పాల్గొన్నారు.

ఆదివారం 23 ఏప్రిల్ 2017

# ఇవేం పనులు

- ఒడ్డునేయకుండా పుల్లేరు లోనే గుర్రపుడెక్క
- అధికారులకు కౌతవరం మహిళల ఆవేదన



పీసీ ఛైర్మన్ చంటి, డీఈఈ బాబులకు వివరిస్తున్న మహిళలు

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్ టుడే:** ఎక్కడైనా గుర్రపుడెక్క తొలగింపు పనుల్లో డెక్క తీసి ఒడ్డున వేస్తారని, కానీ పుల్లేరులో గుర్రపు డెక్కను తీయకుండా పైనుంచి కిందకు తోసేస్తున్నారని, దీంతో నీరు కలుషితమై వేసవిలో వినియోగించుకునేందుకు కూడా పనికి రావడం లేదని కౌతవరం మహిళలు అధికార, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నారు. పుల్లేరును పరిశీలించేందుకు పీసీ ఛైర్మన్ గుత్తా చంటి, డీఈఈ కొడాలి బాబులు శనివారం వచ్చారు. కౌతవరం 1వ వార్డు వద్ద మహిళలు వారికి పరిస్థితిని వివరించారు. పెద్దఎత్తున మహిళలు చేరుకొని పుల్లేరులో దట్టంగా పేరుకున్న గుర్రపుడెక్కను వారికి చూపారు. గతంలో కాల్వలు కట్టి వేసినా పుల్లేరులో ఉండే కొద్దిపాటి నీరు స్వచ్ఛంగా ఉండి వాడుకునేవారమని, కానీ నేడు ఎగువున డెక్కను దిగువకు తోసేయడంతో రేవులన్నీ డెక్కతో నిండి నీరు కలుషితమయ్యాయన్నారు. రెండు, మూడు రోజుల్లో డెక్క తొలగిస్తామని చంటి వారికి హామీ ఇచ్చారు. ఏఈఈ సిద్ధార్థ, వార్డు సభ్యురాలు సునీ, బొర్రా నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

సోమవారం 24 ఏప్రిల్ 2017

# కౌతవరంలో ఘనంగా జెండా పండుగ

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే :** మండలంలోని కౌతవరం చెక్‌పోస్టు మసీదు సమీపంలోని జెండా దిమ్మె వద్ద ఉర్సు మహోత్సవం ఆదివారం సాయంత్రం వేడుకగా నిర్వహించారు. మౌలాలీ జెండా పండుగగా పిలిచే ఈ కార్యక్రమంలో కౌతవరం గ్రామంలోని ముస్లింలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. జెండా దిమ్మె వద్ద నుంచి అలంకరించిన గుర్రంపై చందనం తీసుకుని కొత్త జెండాలను చేత ధరించి ముస్లింలు పెద్దసంఖ్యలో గ్రామోత్సవం చేశారు. ఆనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేసి



గుర్రంతో చందనాన్ని తీసుకెళ్తున్న ముస్లింలు

మిఠాయిలు పంపిణీ చేశారు. రాత్రికి సామూహిక విందు నిర్వహించారు. ఏర్పాట్లను పఠాన్‌ఘోరాఖాన్, అబ్దుల్ సలాం, పఠాన్ బాబాఖాన్, పఠాన్ బషీర్‌ఖాన్, ఎండీ.రఫీ, బుడా, ఎండీ.సాహెబ్, పఠాన్ షమ్మూఖాన్, పఠాన్‌బాషా, షేక్ అలీం, పఠాన్ అన్వర్‌బాషా, అబ్దుల్ బషీర్‌ఖాన్ తదితరులు పాల్గొని ఏర్పాట్లు పర్యవేక్షించారు.